# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.26.09.2017.**

ది.06.09.2017వ తేదిన రూరల్ ఎమ్.ఆర్.ఓ గారు తమ వెబ్లాండ్ మరియు మీభూమి పోర్టల్‌నందు గమనించగా ఫోర్జరి పత్రాల ద్వారా భూములు రిజిస్ట్రేషన్ జరిగిందని ఇచ్చిన రిపోర్టు ఆధారంగా దర్యాప్తు చేయగా.

**1) తెలంగాణా రాష్ట్రం చింతలపాలెంకు చెందిన ఉప్పుతల్ల నరసింహరావు అలియాస్ నర్రా రమేష్ (31)**
**2) కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన బత్తుల నాగరాజు (56)**
**3) గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన దార్ల కామేశ్వరరావు (47)**
**4) విజయవాడ భవానీపురంకు చెందిన కడియం రాజశేఖర్ (48)**
**5) విజయవాడ లంబాడీపేటకు పాండురంగ విఠల్ (52)**
**6) విజయవాడ భవానీపురంకు చెందిన మేకల శ్రీనివాస్ (27)**
**7) పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన కలిగట్ల సాంభమూర్తి (46)**
**8) పమిడిముక్కలకు చెందిన గురివిందపల్లి ఆంజనేయులు (55)లు** కలసి గొల్లపూడి, రామవరప్పాడు, తాడేపల్లి గ్రామాలనందు నకిలీ సర్వే నెంబర్లను లేని భూములపై సృష్టించి మరియు కొన్నిచోట్ల ఉన్న భూమికి అదనంగా భూమిని సృష్టించి వాటిని ఇతర వ్యక్తుల పేరిట ఉన్నట్లు చేయుటకు డబ్బులు తీసుకున్నట్లు తెలిసినది. ఈ క్రమంలోనే వారు నకిలీ స్టాం పులను మరియు నకిలీ భూ యజమానులను, ఫోర్జరీ అడంగల్, పహాని మరియు కలక్టర్ గారి సంతకాలను ఫోర్జరీ చేసి సెటిల్ మెంట్ పట్టాలను, నకిలీ భూ శిస్తు రశీధులను తయారు చేసినట్లు ప్రాధమికంగా తెలియవచ్చింది, ఇంకను తదుపరి దర్యాప్తును కొనసాగించడం జరుగుతుంది.

ఈ కేసుకు సంబంధించి ముఖ్య సూత్రధారి ఉప్పుతల్ల నరశింహారావు అలియాస్ నర్రా రమేష్‌ను మరియు ఇతనికి సహకరించిన బత్తుల నాగరాజు, దార్ల కామేశ్వరరావు, దొంగ యజమానులుగా నటించిన కడియం రాజశేఖర్, కలిగట్ల సాంభమూర్తి, దొంగ లాయర్‌గా నటించిన మేకల శ్రీనివాసులు, దొంగ పత్రాలు ఇచ్చిన గురివిందపల్లి ఆంజనేయులు మరియు నకిలీ స్టాంప్స్, ఆధార్ కార్డులు తయారు చేసిన పాండు రంగా విటల్‌లను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుంది.

-- xx --